# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు పత్రిక

సంపుటి :02 సంచిక :47 బుధవారం 12-11-2025 పేజీలు:4 వెల:2/-

Website:- https://www.crimecounter.in/












## రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా..!

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ ప్రారంభం..

- జూబ్లీహిల్స్ బైపోల్ పోలింగ్ ప్రారంభం
- సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్
- బరిలో 58 మంది అభ్యర్థులు

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉప ఎన్నిక పోలింగ్ ప్రారంభమైంది.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి మృతితో అనివార్యమైన ఈ ఎన్నికలో 4.01 లక్షల మంది ఓటర్లు 407 కేంద్రాల్లో ఓటు వేయనున్నారు. ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేశారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. ఈ ఉప ఎన్నికలో మొత్తం 4.01 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఓటింగ్ కోసం ఎన్నికల సంఘం నియోజకవర్గం పరిధిలో 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మృతి కారణంగా ఈ ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికలో మొత్తం 58 మంది అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ.. ప్రధాన పోటీ మాత్రం మూడు పార్టీల అభ్యర్థుల మధ్యే ఉండనుంది. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత బీఆర్ఎస్ తరపున, నవీన్ యాదవ్ కాంగ్రెస్ తరపున, బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. పోలైన ఓట్ల లెక్కింపు ఈ నెల 14న జరగనుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పోలింగ్ శాతం ఎప్పుడూ ఒక కీలక అంశంగా మారుతోంది. గతంలో జరిగిన ఎన్నికల గణాంకాలను పరిశీలిస్తే, ఈ నియోజకవర్గంలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతోంది. 2014లో 50.18 శాతం, 2018లో 45.59 శాతం, 2023లో 47.58 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. తక్కువ పోలింగ్ శాతం ఈ ఉప ఎన్నిక ఫలితాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం ఉంది. అందుకే, పార్టీలు తమ ఓటు బ్యాంక్‌ను పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇక అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. ఇక ఈ ఎన్నిక కోసం రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా డ్రోన్లను వినియోగిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా చర్యలు తీసుకునేందుకు పోలింగ్ జరిగే ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా పోలీసులు నిఘా పటిష్ఠం చేశారు. జూబ్లీహిల్స్‌లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు జాబితాలో పేరుంటే చాలు. ఓటరు గుర్తింపు కార్డు కాకుండా 12 ప్రత్యామ్నాయ ఫొటో %Xణ%లలో దేనినైనా పోలింగ్ సిబ్బందికి చూపించి ఓటేయొచ్చు. ఆధార్, జాబ్‌కార్డు, బ్యాంకు-పోస్టాఫీస్ పాస్‌బుక్, డ్రైవింగ్ లైసెన్స్, %ూూచీ%, పాస్‌పోర్ట్, ఆరోగ్యబీమా స్మార్ట్ కార్డు, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్ చూపించి ఓటు వేయొచ్చని అధికారులు స్పష్టం చేశారు.

## అభయాంజనేయ స్వామి దేవాలయం లో విశేష పూజలు, అన్నదానం.



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, చిలుకూరు. నవంబర్ 11 ( తోళ్ల గురునాథం సూర్యాపేట జిల్లా బ్యూరో ):- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం చిలుకూరు కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో మంగళవారం, నవంబర్ నెల 11 వ తేదీ, కార్తీక మాసం 3,వ మంగళవారం రోజు శుభ సందర్బంగా మంగళవారం రావడం , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ,ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించారు. అన్నదాన ప్రసాదం దాతలు అన్నదాతలు శ్రీ కోటయ్య పిచ్చమ్మ, కనకరాజు, శ్రావణి, వీరి పిల్లలు ఇషా, హృతీష,వారి కుటుంబ సభ్యులు మరియు ఏపూరి. సైదమ్మ,అంజలా జావేరి, వంశీ సుకన్య, టాగూర్, ఆలయం కమిటీ చైర్మన్ కోడారు వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వారిచే అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజ లు చేసారు. ఇట్టి కార్యక్రమం లో ఆలయం చైర్మన్ కోడారు వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు వారి, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అన్నదాతలు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఆ తర్వాత ఆలయం అర్చకులు భక్తుల కు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం 12 గంటకు భక్తులు కు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు దాదాపు 500 వందల పై చిలుకు అన్నిప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయం సంప్రదాయం ప్రకారం ఆలయం అర్చకులు రజనీ కాంత్ ఆచార్య , కమిటీ సభ్యులు కు స్వామి వారి ఆశీస్సులు తో సన్మానం చేసి ఆశీర్వాదం అందజేసారు. ఇట్టి కార్యక్రమం లో ఆలయం చైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు, బొమ్మిరెడ్డి సమ్మిరెడ్డి, కొడారు శ్రీనివాసరావు, లక్ష్మయ్య, కట్టెకోల చంద్రయ్య, గోపయ్య, వీరభద్రం, సుశీల,, లక్ష్మీ, రోజా భవానీ, లక్ష్మీ ,లావణ్య మంగమ్మ పద్మ, రమేష్ మరియు గ్రామం పెద్దలు, స్వామి వారి భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి అబుల్ కలాం ఆజాద్.



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 11 ( తోళ్ల గురునాథం సూర్యాపేట జిల్లా బ్యూరో ) :- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రంలో గల కె ఆర్ ఆర్ కళాశాలలో, తొలి నాటి మాజీ విద్యా శాఖ మంత్రి, స్వాతంత్ర సమరయోధుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. అదసారాణి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వతంత్ర భారతదేశంలో విద్యారంగ అభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప వ్యక్తి భారత రత్న అబుల్ కలాం ఆజాద్ అని, కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. హదసారాణి మేడం అన్నారు. తొలి నాటి మాజీ విద్యా శాఖ మంత్రి స్వాతంత్ర సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వ ర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి జాతీయ విద్యా దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పల్ మాట్లాడుతూ స్వాతంత్రో ద్యమం తో పాటు దేశంలో విద్యారంగం బలోపేతానికి ఆయన చేసిన కృషి గొప్పద న్నారు. ఆజాద్ పేరు మీద ప్రభుత్వం సెంట్రల్ యూని వర్సిటీ ఐన మౌలానా ఆజాద్ యూనివర్సిటీని హైదరాబాదు లో నెలకొల్పడం జరిగిందని తెలిపారు. ఆయన ఆశయ సాధనకు విద్యార్థులు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో కళాశాల వయసు ప్రిన్సిపల్ చంద అప్పారావు, అధ్యాపకులు జి. సైదులు, ఎస్ ఎం రఫీ, సైదమ్మ, కే. సైదులు, టి రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 ఫలితాలలో విజయం సాధించిన షేక్ సమీనా, షేక్ యాకుబ్ పాషా లకు ఘన సన్మానం.




సన్మానించిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్.

తేదీ.11-11-2025 న జాతీయ విద్యా దినోత్సవం మరియు భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి, భారతదేశ స్వతంత్ర సమరయోధుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సూర్యాపేట కలెక్టరేట్ తేజస్ నందులాల్ పవర్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్ 2 ఫలితాలలో విజయం సాధించి, సెక్రటేరియట్లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా నియామకమైనటువంటి కుమారి షేక్ సమీనా తండ్రి ముస్తఫా (కోదాడ) మరియు షేక్ యాకూబ్ పాషా తండ్రి హామద్ (కోదాడ) లను కలెక్టర్ శ్రీ తేజస్ నందలాల్ పవర్ ఘనంగా సన్మానించారు. మరియు ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధికారి శ్రీ శ్రీనివాస్, మరియు టీఎస్ మేసా అధ్యక్షులు షేక్ బడేసాహెబ్, ప్రధాన కార్యదర్శి షేక్ జాఫర్, మౌలానా అత్తహర్ సాహెబ్, ముఫ్తి అస్రార్ మౌలానా ఉలేమాలు, వాక్ బోర్డ్ మెంబర్ గులాం ఎస్కేదాని మజహార్, ఎస్.కె ముస్తఫా ఇతర మత పెద్దలు, నాయకులు మరియు టీఎస్ మేసా సూర్యాపేట బృందం అభినందించి మెమెంటో మరియు శాలువాచే సన్మానించడం జరిగినది.

## దేవాలయం లో అభిషేకాలు



శ్రీ కాల్వ వోడ్డు అభయాంజనేయ స్వామి దేవాలయం లో అభిషేకాలు, విశేష పూజలు, అన్నదానం

క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు నవంబర్ 11 చిలుకూరు మండల రిపోర్టర్ :- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో ఈ రోజు మంగళవారం, నవంబర్ నెల 11 వ తేదీ, కార్తీక మాసం 3,వ మంగళవారం రోజు శుభ సందర్బంగా మంగళవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ,ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించారు. అన్నదాన ప్రసాదం దాతలు అన్నదాతలు శ్రీ కోటయ్య పిచ్చమ్మ, కనకరాజు, శ్రావణి, వీరి పిల్లలు ఇషా, హృతీష,వారి కుటుంబ సభ్యులు మరియు ఏపూరి. సైదమ్మ,అంజలా జావేరి, వంశీ సుకన్య,

# దేవాలయం లో అభిషేకాలు



టాగూర్. ఆధ్వర్యంలో ఆలయం కమిటీ వారిచే అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజ లు చేసారు.ఇట్టి కార్యక్రమం లో ఆలయం ఛైర్మన్, కమిటీ సభ్యులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు .ఆ తర్వాత ఆలయం అర్చకులు భక్తుల కు తీర్థ ప్రసాదాలు అందజేశారు.మధ్యాహ్నం 12 గంటకు భక్తులు కు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు దాదాపు 500 వందల పై చిలుకు అన్ని ప్రసాదాన్ని స్వీకరించారు.ఆలయం సంప్రదాయం ప్రకారం ఆలయం అర్చకులు రజనీ కాంత్ ఆచార్య , కమిటీ సభ్యులు కు స్వామి వారి ఆశీస్సులు తో సన్మానం చేసి ఆశీర్వాదం అందజేసారు. ఇట్టి కార్యక్రమం లో ఆలయం ఛైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు,బొమ్మిరెడ్డి సమ్మిరెడ్డి, కొడారు శ్రీనివాసరావు, లక్ష్మయ్య, కట్టెకోల చంద్రయ్య, గోపయ్య, వీరభద్రం, సుశీల,, లక్ష్మీ, రోజా భవానీ, లక్ష్మీ,లావణ్య మంగమ్మ పద్మ, రమేష్ మరియు గ్రామం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విస్తృత తనిఖీలు



కోదాడ పట్టణంలో విస్తృత తనిఖీలు నిర్వహించిన జిల్లా పోలీస్ స్పెషల్ టీమ్స్.

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 11 ( తోళ్ల గురునాథం సూర్యాపేట జిల్లా బ్యూరో):- ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల సంఘటన సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో పోలీసు శాఖ భద్రత చర్యల్లో భాగంగా కోదాడ పట్టణంలో జిల్లా పోలీస్ భద్రతా విభాగం పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా పౌరుల భద్రతా కు అధికప్రదన్యం ఇస్తూ ఈతనికీలు చేశారు. తనిఖీల్లో పాల్గొన్న డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసు. బస్టాండ్, కూరగాయల మార్కెట్, షాపింగ్ మాల్స్ వద్ద విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్సులు నిలుపు ప్రాంగణాలను, దుకాణాలు బస్సులు, ప్రయాణికుల లగేజీ అనుమానిత వ్యక్తులను తనిఖీ చేశారు. పట్టణంలో మెరుగైన భద్రత కల్పించడం, డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు, నిషేధిత పదార్థాల అక్రమ రవాణా నిరోధించడం, కొత్త వ్యక్తుల కదలికలు నివారణ కోసం విస్తృతమైన ఈ తనిఖీలు నిర్వహించారు. గుర్తింపు నిర్ధారణ లేని వ్యక్తులకు, అనుమానితులు లాడ్జ్ ల నందు వసతి ఇవ్వవద్దు అని కోరారు. మాదకద్రవ్యాలు గుర్తించే డాగ్, పేలుడు పరదర్థాలు గుర్తించే డాగ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు చేశారు.

# 137 వ జయంతి


- టీజేఏ ప్రెస్ క్లబ్ లో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి
- కవిగా పాత్రికేయునిగా స్వాతంత్ర సమరయోధుడిగా
- కేంద్ర విద్యా మంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడిన అధ్యక్షుడు షేక్ సైదా




క్రైమ్ కౌంటర్ న్యూస్ హుజూర్ నగర్ నవంబర్ 11 హుజూర్ నగర్ పట్టణంలోని సూర్యాపేట జిల్లా టీజేఏ ప్రెస్ క్లబ్ నందు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి వేడుకలను టీజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు షేక్ సైదా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ అసలు పేరు “మొహియుద్దీన్ అహ్మద్” ఆయన అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్, బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావిణ్యుడు.'అబుల్ కలాం' అనేది బిరుదు,'ఆజాద్' కలంపేరు. మక్కానగరంలో 1888 నవంబరు 11 న జన్మించాడు. అతని వంశస్థులు బాబర్ రోజుల్లో హేరాత్ (ఆఫ్ఘనిస్తాన్లో ఒక నగరం) కు చెందిన వారు.ఆజాద్ ముస్లిం పండితులు, లేదా మౌలానాల వంశం నుండి వచ్చాడు. అతని తల్లి ఒక అరబ్, షేక్ మహ్మద్ జహీర్ వత్రి, అతని తండ్రి మౌలానా ఖైరుద్దీన్ ఆఫ్ఘన్ మూలాల ఉన్న ఒక బెంగాలీ ముస్లిం. ఖైరుద్దీన్ సిపాయి తిరుగుబాటు సమయంలో భారతదేశం నుండి మక్కా వెళ్లి అక్కడే స్థిరపడ్డారు.సాంప్రదాయ ఇస్లామిక్ విద్య అభ్యసించాడు.ఆయన విద్య ఇంట్లోనే సాగింది.మొదట తండ్రి, పిదప ఉపాధ్యాయులు ఇంట్లోనే బోధించారు.ఆజాద్ మొదట అరబిక్, పెర్షియన్ నేర్చుకున్నాడు. తరువాత తత్వశాస్త్రం, రేఖాగణితం, గణితం, బీజగణితం అభ్యసించాడు. స్వీయ అధ్యయనం ద్వారా ఇంగ్లీష్, ప్రపంచ చరిత్ర, రాజకీయాలు నేర్చుకున్నాడు. ఆజాద్ మౌలానా అగుటకు కావలసిన మత శిక్షణ పొందాడు.అతను దివ్య ఖురాన్ పై భాష్యం వ్రాసాడు.16 సంవత్సరాల వయసులో లిసానస్ సిదిక్ (సత్యవాణి) అనే పత్రికను స్థాపించి శాంతి మరియు మత సామరస్యం గురించి సందేశాలను ప్రచారం చేయడం కోసం పత్రిక ద్వారా ఆయన తన భావాలను, ఆలోచనలను ప్రజల్లోకి తీసుకువెళ్లారు. 1912 లో ఉర్దూలో 'అల్ హిలాల్' అనే వార పత్రిక ముస్లింల మధ్య విప్లవాత్మక భావాలను పెంచడానికి ప్రారంభించారు. అల్ హిలాల్ మోర్లే-మింటో సంస్కరణల ఫలితంగా రెండు వర్గాల మధ్య చెలరేగిన సంఘర్షణల తర్వాత హిందూ మతం-ముస్లిం వర్గాల మధ్య ఐక్యత కుదుర్చటంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషించింది. 'అల్ హిలాల్' అతివాద భావనల ఒక విప్లవాత్మక ధ్వనిగా మారింది. ప్రభుత్వం వేర్పాటువాద భావనల ప్రచారకునిగా “అల్- హిలాల్”ను భావిస్తింది. ప్రభుత్వం దానిని 1914 లో నిషేధించింది.హిందూ -ముస్లిం ఐక్యత ఆధారంగా విప్లవాత్మక ఆలోచనలతో మరో పత్రికను “అల్ బలఘ్” ప్రారంభించారు.1916 లో ప్రభుత్వం ఈ పత్రికను కూడా నిషేధించారు.గాంధీజీ ప్రారంభించిన “సహాయ నిరాకరణ” ఉద్యమం ను సమర్ధించి 1920 లో భారత జాతీయ కాంగ్రెస్ లో చేరాడు.ఇతడు ఢిల్లీ కాంగ్రెస్ ప్రత్యేక సెషన్ అధ్యక్షుడు గా (1923) ఎన్నికయ్యాడు.గాంధీజీ ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని 1930లో అరెస్టు అయ్యాడు. ఒక సంవత్సరంన్నర పాటు మీరట్ జైల్లో ఉంచారు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించాడు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1940 (రాంగడ్) లో కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు.1942 నుండి 1946 మధ్యకాలంలో, బ్రిటిష్ ప్రభుత్వం చేత మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ కోటలో ఖైదులో ఉన్నప్పుడు “గుబార్-ఎ-ఖాతిర్” పుస్తకం అత్యంత ముఖ్యమైన రచనలలో ఒకటి ఇది ఉర్దూ సాహిత్యంలో ఒక విలువైన రచన అని చెప్పవచ్చు.భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన వ్యక్తిగత అనుభవాలు. భారతదేశ విభజన వెనుక ఉన్న రాజకీయ కారణాలను మతపరమైన కారణాల కంటే ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ ఆజాద్ దృక్కోణం నుండి స్వాతంత్ర్యం మరియు స్వేచ్ఛపై ఆయన ఆలోచనలతో ఆత్మకథాత్మక పుస్తకం “ఇండియా విన్స్ ఫ్రీడమ్” ఈ పుస్తకం భారత స్వాతంత్ర్య ఉద్యమం, ముఖ్యంగా విభజన సమయంలో జరిగిన సంఘటనల గురించి వివరిస్తుంది. ఇది మౌలానా ఆజాద్ వ్యక్తిగత అనుభవాలు మరియు స్వాతంత్ర్యం, రాజకీయాలపై ఆయన అభిప్రాయాలను తెలియజేస్తుంది.1947 ఆగష్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి మొట్టమొదటి కేంద్ర విద్యా శాఖ మంత్రి గా బాధ్యతలు చేపట్టి 1958 జనవరి 22 వరకు కొనసాగారు. ఫిబ్రవరి 22న 69 సంవత్సరాల వయసులో ఆయన మరణించడం జరిగింది.ఆయన మరణానంతరం,1992లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న లభించింది.కవిగా పాత్రికేయునిగా స్వాతంత్ర సమరయోధుడిగా,కేంద్ర విద్యా మంత్రిగా ఆయన చేసిన సేవలకు పురస్కరించు కొని జయంతిని ప్రతి సంవత్సరం నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవం జరుపుకుంటామన్నారు. అబ్దుల్ కలాం ఆజాద్ చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో టీజేఏ కమిటీ సభ్యులు కొత్తపల్లి మధుసూదన్, కొల్లోజు నాగేంద్ర చారి, భయ్యారపు రవీంద్ర, భీమపంగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ల నిర్లక్ష్యంతో బాలింత మృతి..

- డాక్టర్ల నిర్లక్ష్యంతో బాలింత మృతి
- ప్రైవేటు హాస్పిటల్‌కు రూ. కోటి ఫైన్
- రూ.90 లక్షలు పుట్టిన బిడ్డ పేరుతో డిపాజిట్



వైద్యుల నిర్లక్ష్యంతో బాలింత మృతి చెందిన కేసులో నల్గొండ జిల్లా వినియోగదారుల ఫోరం సంచలన తీర్పునిచ్చింది. కామినేని హాస్పిటల్ వైద్యుల తప్పిదం కారణంగా మరణించిన స్వాతి అనే బాలింత కుటుంబానికి కోటి రూపాయల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. ఇందులో 90 లక్షలు బిడ్డ పేరున, 10 లక్షలు తండ్రికి చెల్లించాలని, అదనంగా లక్ష రూపాయల జరిమానా కూడా విధించింది. నెల రోజుల్లో చెల్లించకపోతే వడ్డీతో సహా చెల్లించాలని ఫోరం స్పష్టం చేసింది. నల్గొండ జిల్లా నార్కట్‌పల్లిలోని కామినేని హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యంపై జిల్లా వినియోగదారుల ఫోరం సంచలన తీర్పును వెలువరించింది. వైద్యుల తప్పిదం కారణంగా ఓ బాలింత మరణించిన కేసులో మృతురాలి కుటుంబానికి రూ. కోటి పరిహారం చెల్లించాలని ఫోరం ఆదేశించింది. వివరాల్లోకి వెళితే.. నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన అస్నాల స్వాతి డెలివరీ కోసం 2018 జూలై 13న కామినేని హాస్పిటల్‌లో చేరింది. డాక్టర్లు ఆమెకు అనస్థీషియా ఇచ్చి ఆపరేషన్ చేసి శిశువును బయటకు తీశారు. అయితే, మరుసటి రోజు ఉదయం 9:15 గంటల వరకు కూడా స్వాతికి స్పృహ రాకపోవడంతో కుటుంబ సభ్యులకు అనుమానం కలిగింది. డాక్టర్లను ప్రశ్నించగా, మత్తుమందు డోస్ సరిపోకపోవడంతో రెండో డోస్ ఇచ్చామని అందుకే స్పృహ రావడానికి ఆలస్యం అవుతుందని సమాధానం ఇచ్చారు. కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలకు సమాచారం ఇవ్వడంతో వారు ఆసుపత్రికి వచ్చి నిలదీశారు. ఈ సమయంలోనే స్వాతిని ఐసీయూలోకి తరలించారు. 14వ తేదీ ఉదయం స్వాతి ఉన్న బెడ్ అంతా రక్తంతో నిండిపోవడాన్ని చూసి ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు ప్రశ్నించగా.. ఆమె కోమాలోకి వెళ్లిందని వంద మందిలో ఒకరికి ఇలా జరుగుతుందని డాక్టర్లు చెప్పారు. ఆ తర్వాత ఉదయం 9:15 గంటలకు స్వాతి భర్త క్రాంతికుమార్‌తో 'హైరిస్క్' పేపర్‌పై సంతకం చేయించుకుని సుమారు గంటన్నర తర్వాత ఆమె చనిపోయినట్లు ప్రకటించారు. దీంతో కామినేని డాక్టర్లు మాధవి, సునీతా మిశ్రా, ప్రసాద్, మారుతి సహా ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే స్వాతి మరణించిందని ఆరోపిస్తూ ఆమె భర్త క్రాంతికుమార్, తండ్రి సత్యనారాయణ.. అడ్వకేట్ మేరెడ్డి నర్సింహారెడ్డి ద్వారా నల్గొండ జిల్లా వినియోగదారుల ఫోరంను ఆశ్రయించారు. కేసును పూర్తిస్థాయిలో విచారించిన ఫోరం కామినేని డాక్టర్ల నిర్లక్ష్యం స్పష్టంగా ఉందని నిర్ధారించింది. ఈ మేరకు బాధిత కుటుంబానికి రూ. కోటి పరిహారం చెల్లించాలని తీర్పు ఇచ్చింది. పరిహారంలో రూ. 90 లక్షలను స్వాతి కుమారుడు దేవాన్ష్ శౌర్య పేరున జాతీయ బ్యాంకులో డిపాజిట్ చేయాలని మిగతా రూ. 10 లక్షలను స్వాతి తండ్రి సత్యనారాయణకు చెల్లించాలని ఆదేశించింది. అదనంగా రూ. లక్ష ఫైన్‌ను కూడా బాధిత కుటుంబానికే చెల్లించాలని తీర్పునిచ్చింది. ఈ పరిహారం మొత్తాన్ని నెల రోజుల్లోగా చెల్లించాలని, లేదంటే 9 శాతం వడ్డీని కలిపి చెల్లించాల్సి ఉంటుందని ఫోరం ఉత్తర్వుల్లో పేర్కొంది.

# హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్..

- హైదరాబాద్ మెట్రో రైలులో కొత్త శకం
- రద్దీ తగ్గించడానికి కోచ్‌ల సంఖ్య ఆరుకు పెంపు
- త్వరలోనే పట్టాలెక్కనున్న కోచ్‌లు



హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు శుభవార్త. త్వరలో మెట్రో రైళ్లలో కోచ్‌ల సంఖ్య పెరగనుంది. ప్రస్తుతం ఉన్న మూడు కోచ్‌ల రైళ్లకు అదనంగా నాలుగు, ఆరు కోచ్‌ల రైళ్లను ప్రవేశపెట్టేందుకు పరిశీలిస్తోంది. దీనివల్ల రైళ్ల మధ్య సమయం రెండు నిమిషాలకు తగ్గి, ప్రయాణికుల రద్దీ సమస్య తీరనుంది. హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్. త్వరలో వెయిటింగ్ కష్టాలు తీరిపోనున్నాయి. ప్రస్తుతం పీక్ ఆవర్స్‌లో 5 నిమిషాలకో ట్రైన్, రద్దీ లేని సమయంలో 10.12 నిమిషాలకో ట్రైన్ నడుస్తుండగా.. త్వరలోనే 2 నిమిషాలకో ట్రైన్ అందుబాటులోకి రానున్నాయి. నగరవాసులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న మెట్రో రైలు కోచ్‌ల సంఖ్య పెంపు నిర్ణయాన్ని హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ పరిశీలిస్తోంది. పెరుగుతున్న ప్రయాణీకుల రద్దీకి ప్రస్తుతం ఉన్న మూడు కోచ్‌ల రైళ్లు సరిపోవడం లేదనే ఫిర్యాదుల నేపథ్యంలో బిజీ రూట్లలో నాలుగు, ఆరు కోచ్‌ల రైళ్లను ప్రవేశపెట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం, మూడు కారిడార్లలో తిరుగుతున్న 56 మెట్రో రైళ్లలో కేవలం మూడు కోచ్‌లు మాత్రమే ఉన్నాయి. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, బెంగళూరు వంటి ఇతర నగరాల్లో మెట్రో రైళ్లు నాలుగు, ఆరు, కొన్నిచోట్ల ఎనిమిది కోచ్‌లతో నడుస్తున్నాయని హైదరాబాద్ నగరంలో నడపాలని ప్రయాణికులు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రయాణికుల సంఖ్య, నిర్వహణ సాధ్యత, ఇతర కీలక అంశాలను పరిగణనలోకి తీసుకుని



కనీసం 40 నుంచి 60 అదనపు కోచ్‌లను సేకరించాలని నిర్ణయించింది. మేనేజింగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ.. కొత్త కోచ్‌లను ఇప్పటికే ఉన్న రైళ్లకు జోడించకుండా రూట్ అవసరాలు,ప్రయాణికుల రద్దీని బట్టి మూడు, నాలుగు లేదా ఆరు కోచ్‌ల కాన్ఫిగరేషన్‌లను లేదా మల్టీ ట్రైన్లను ప్రవేశపెట్టాలని భావిస్తున్నామని చెప్పారు. ఈ కోచ్‌లను దేశంలోని మూడు ప్రముఖ మెట్రో తయారీ యూనిట్లైన ఆల్‌స్టోమ్, బీఈఎంఎల్ లిమిటెడ్, టిట్లఘర్ రైల్ సిస్టమ్స్ నుంచి సేకరించనున్నట్లు తెలిపారు. ఎక్కువ కోచ్‌లను ప్రవేశపెట్టడం వల్ల సర్వీసుల ఫ్రీక్వెన్సీ పెరుగుతుందని.. తద్వారా ప్రయాణికులు వెయిటింగ్ టైం తగ్గుతుందన్నారు. రెండు రైళ్ల మధ్య సమయాన్ని రెండు నిమిషాలకు తగ్గించవచ్చునని చెప్పారు. ఇది కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులకు, విద్యార్థులకు ముఖ్యంగా పీక్ అవర్స్‌లో జర్నీ చేసేవారికి ఉపయోగపడుతుందన్నారు. అయితే, ఈ కోచ్‌లు హైదరాబాద్‌కు చేరుకోవడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం చర్చలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నాయన్నారు. ఆర్డర్ ఇచ్చిన తర్వాత కోచ్‌లు హైదరాబాద్‌కు చేరుకోవడానికి కనీసం రెండేళ్లు పడుతుందన్నారు. ఎల్అండ్ టీ నుంచి ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా టేకోవర్ చేసుకున్న తర్వాత ఈ ప్రక్రియను చురుగ్గా ముందుకు తీసుకువెళ్తామని చెబుతున్నారు. కాగా, ఈ నిర్ణయాన్ని రెగ్యులర్ మెట్రో ప్రయాణికులు స్వాగతించారు. ప్రతిరోజు పీక్ అవర్స్‌లో రద్దీగా ఉండే కంపార్ట్‌మెంట్‌లతో ఇబ్బంది పడాల్సి వస్తోందని.. ఎక్కువ కోచ్‌లు చేర్చడం రద్దీ సమస్యను చాలా వరకు పరిష్కరిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం మహిళల కోసం ఒకే కోచ్ ఉందని.. కోచ్‌ల సంఖ్య పెరిగితే మహిళల కోసం కనీసం రెండు కంపార్ట్‌మెంట్లను రిజర్వ్ చేయాలని మెట్రో అధికారులను కోరుతున్నాను. కాగా, ఈ నిర్ణయం అమలులోకి వస్తే హైదరాబాద్ మెట్రో ప్రయాణం మరింత సులభతరం కానుంది.

# జూబ్లీహిల్స్ బైపోల్ పోలింగ్..

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక
- మందకొడి పోలింగ్
- స్థానికేతర నేతలపై ఈసీ ఆగ్రహం, కేసులు




జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ మందకొడిగా సాగుతోంది. ఉదయం 11 గంటలకే 20.76 శాతం ఓటింగ్ నమోదైంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఇద్దరు ఎమ్మెల్యేలు, ఓ ఎమ్మెల్సీలపై కేసులు నమోదయ్యాయి. ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ మందకొడిగా కొనసాగుతోంది. ఉదయం 11 గంటల సమయానికి కేవలం 20.76 శాతం పోలింగ్ మాత్రమే నమోదైంది. పోలింగ్ శాతం తక్కువగా ఉండటంతో, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఇద్దరు ఎమ్మెల్యే, ఓ ఎమ్మెల్సీలపై కేసులు నమోదయ్యాయి. నిబంధనలను ఉల్లంఘిస్తున్న స్థానికేతర నేతల తీరుపై ఎన్నికల సంఘం (ఈసీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఓటర్లను ప్రభావితం చేసే విధంగా పోలింగ్ బూత్‌ల పరిసరాల్లో తిరుగుతున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై ఈసీ సీరియస్ అయింది. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించినట్లుగా గుర్తించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, రామచంద్రూ నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈసీ ఆదేశాల నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ స్పందిస్తూ.. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడిన స్థానికేతర ప్రజాప్రతినిధులపై ఇప్పటివరకు మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు తెలిపారు. కోడ్ ఉల్లంఘించిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను గుర్తించామని ఆయన స్పష్టం చేశారు. పోలింగ్ సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ ప్రక్రియ పూర్తయ్యేందుకు అధికారులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మరింత కఠినంగా వ్యవహరిస్తామని అధికారులు హెచ్చరించారు. ఉప ఎన్నికలో పోటీ చేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి సునీత ఎల్లారెడ్డిగూడ నవోదయనగర్‌లో తన ఓటు వేశారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి నాగార్జుననగర్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ యూసఫ్ గూడా వెంకటగిరిలోని నాజర్ స్కూల్లో కుటుంబ సమేతంగా ఓటు వేశారు. సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ జరగనుండగా.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు ఈ నెల 14న జరగనుంది.

# చిన్నతనం నుంచే గుండె సమస్య..

- చిన్నతనం నుంచే గుండె సమస్య
- హార్ట్ సర్జరీ చేయించుకున్న బీజేపీ ఎంపీ కొండా
- సర్జరీ విజయవంతమైందని ట్వీట్



చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయవంతంగా గుండె శస్త్రచికిత్స చేయించుకున్నారు. చిన్నతనం నుంచే గుండె కవాట సమస్యతో బాధపడుతున్న ఆయన.. మినిమల్లీ ఇన్వాసివ్ పద్ధతిలో ఏవోర్టిక్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ చేయించుకున్నారు. సర్జరీ తర్వాత ఉత్సాహంగా బయటకు వస్తానని, త్వరలోనే పార్లమెంట్ సెషన్స్‌కు హాజరవుతానని తెలిపారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గాన్ని ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి హార్ట్ సర్జరీ చేయించుకున్నారు. ఇవాళ ఉదయం ఆయనకు సర్జరీ చేయగా.. డాక్టర్లు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ విషయాన్ని కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్వయంగా ట్విట్టర్ ఎక్స్ వేదికగా ధృవీకరించి సర్జరీ విజయవంతమైందని.. మీ అందరికీ ధన్యవాదాలు అంటూ ట్వీట్ చేశారు. సర్జరీకి ముందు ఆయన తన ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలను ట్విట్టర్‌లో పంచుకున్నారు. సుమారు నలభై సంవత్సరాలుగా అంటే చిన్నతనం నుంచే తాను గుండె సమస్యతో బాధపడుతున్నట్లు చెప్పుకొచ్చారు. రుమాటిక్ ఫీవర్ కారణంగా తన గుండె కవాటం లీక్ అవుతోందని ఆయన తెలిపారు. శారీరకంగా దృఢంగా ఉండటం వల్ల నాన్-ఇన్వాసివ్ పద్ధతి అయిన 'టావీ' కాకుండా.. మినిమల్లీ ఇన్వాసివ్ ఏవోర్టిక్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ సర్జరీని ఎంచుకున్నట్లు వెల్లడించారు. ఈ సర్జరీ గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. సర్జరీ తర్వాత 5 నుంచి 10 ఏళ్లు వయసు తగ్గినంత ఉత్సాహంగా బయటకు వస్తానని ఆయన ట్వీట్ చేశారు. రానున్న పార్లమెంట్ సెషన్స్ నాటికి తాను సంపూర్ణ ఆరోగ్యంతో.. పర్ఫెక్ట్ కండిషన్‌లో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. తన ఆరోగ్యానికి సంబంధించి ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ కార్యాలయం నుంచి వస్తాయన్నారు. శస్త్రచికిత్స, రికవరీ సమయంలో కూడా తన కార్యాలయం యథావిధిగా పనిచేస్తుందని.. ప్రజలు తమ అత్యవసరాల కోసం 040-23301959 లేదా 040-23301960 నంబర్లను సంప్రదించవచ్చని ఆయన ట్వీట్‌లో పేర్కొన్నారు. కాగా, శస్త్రచికిత్స విజయవంతం అయినందుకు పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు, ఆయన అనుచరులు పెద్ద ఎత్తున సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో, త్వరగా ప్రజా సేవలో పాల్గొనాలని అందరూ కోరుకుంటున్నారు. కాగా, కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఇటీవల వివాదాస్పద కామెంట్స్ చేసి విమర్శల పాలయ్యారు. చేవెళ్ల రోడ్డు ప్రమాదం తర్వాత మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఆయన.. ప్రస్తుతం రోడ్లు ఎంత బాగా ఉంటే అన్ని యాక్సిడెంట్లు అవుతున్నాయని అన్నారు. రోడ్లు బాగోలేకపోతేన్టే యాక్సిడెంట్లు జరగటం లేదని అన్నారు. ఈ కామెంట్లపై ప్రత్యర్థి పార్టీల నేతలు విమర్శలు గుప్పించగా.. తాను ఆ ఉద్దేశ్యంతో అనలేదని వివరణ ఇచ్చుకున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్..



జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత తీవ్ర ఆరోపణలు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో రిగ్గింగ్ జరుగుతోందని, ఓటర్లను భయపెడుతున్నారని, పలుచోట్ల రౌడీషీటర్లు తిరుగుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య జూబ్లీహిల్స్‌లో ఎందుకు తిరుగుతున్నారని ప్రశ్నించారు. మరోవైపు హైదరాబాద్ సీపీ సజ్జనార్ డ్రోన్ల ద్వారా పోలింగ్ పరిస్థితిని పర్యవేక్షించారు. దేశంలోనే తొలిసారి 150 డ్రోన్ కెమెరాలతో పోలింగ్ కేంద్రాల భద్రతను పరిశీలిస్తున్నామని తెలిపారు. మొత్తం పోలింగ్ ప్రశాంతంగా సాగుతోందని సీపీ పేర్కొన్నారు. రాష్ట్ర రాజకీయాలలో కీలకమైన జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక పోలింగ్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో నియోజకవర్గంలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. ఓ వైపు ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటుండగా.. మరోవైపు అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం, ఆరోపణల పర్వం నడుస్తోంది. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అభ్యర్థి మాగంటి సునీత పోలింగ్ కేంద్రాల వద్ద జరుగుతున్న పరిణామాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో రిగ్గింగ్ జరుగుతోందని.. తమ పార్టీ మద్దతుదారులు కాని ఓటర్లను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆమె ఆరోపించారు. రౌడీషీటర్లు నిస్సంకోచంగా తిరుగుతూ.. ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని సునీత ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య నియోజకవర్గంలో పర్యటించడంపై ఆమె అభ్యంతరం తెలిపారు. ఈ ముఖ్య నాయకులకు పోలింగ్ సమయంలో జూబ్లీహిల్స్‌లో ప్రత్యేకంగా ఏం పని అని ప్రశ్నించారు. ఇది ఎన్నికల నిబంధనలకు విరుద్ధమనే కోణంలో ఆమె తన అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. తద్వారా అధికార పార్టీపై రాజకీయ ఒత్తిడి పెంచే ప్రయత్నం చేశారు. అభ్యర్థి ఆరోపణల నేపథ్యంలో ఎన్నికల అధికారులు, పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ (సీపీ) సజ్జనార్ స్వయంగా పోలింగ్‌ను పర్యవేక్షించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించడానికి ఆయన వినూత్నమైన డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. పోలింగ్ మొత్తం ప్రశాంతంగా జరుగుతోందని స్పష్టం చేశారు. అంతేకాకుండా.. దేశంలోనే తొలిసారిగా ఒక ఉపఎన్నిక పోలింగ్‌ను పర్యవేక్షించడానికి ఇంత పెద్దఎత్తున డ్రోన్ టెక్నాలజీని వాడుతున్నామని తెలిపారు. మొత్తం 150 డ్రోన్ కెమెరాలను ఈ విధుల్లో ఉపయోగిస్తున్నామని.. దీనివల్ల పోలింగ్ కేంద్రాల లోపల, వెలుపల జరిగే ప్రతి అంశాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షించడం సాధ్యమవుతుందని వివరించారు. ఈ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు ఓటర్లలో భరోసా నింపడంతో పాటు.. రిగ్గింగ్ వంటి అక్రమాలకు పాల్పడాలనుకునే వారికి హెచ్చరికగా నిలుస్తున్నాయి. ఉదయం మందకొడిగా మొదలైన పోలింగ్.. మధ్యాహ్నం తర్వాత పుంజుకుందని, సాయంత్రం వరకు ఓటింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# 163 ఓపెన్ ప్లాట్లకు బహిరంగ వేలం..

తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్.. హైదారబాద్‌కు సమీపంలోని తొర్రూర్, బహదూర్‌పల్లి, కుర్మల్‌గూడ ప్రాంతాల్లోని 163 ఓపెన్ ప్లాట్లను బహిరంగ వేలం ద్వారా విక్రయించనుంది. నవంబర్ 17, 18 తేదీల్లో ఈ వేలం ప్రక్రియ జరగనుంది. ఎటువంటి వివాదాలు లేని.. పూర్తి మౌలిక వసతులున్న ఈ ప్లాట్లను దక్కించుకోవడానికి కొనుగోలుదారులు అధిక ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా తొర్రూర్ (125 ప్లాట్లు) ప్రాంతంలో గృహ భూములకు ఉన్న డిమాండ్ దృష్ట్యా.. ప్లాట్లను స్వయంగా చూసి వేలంలో పాల్గొనేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. ఆసక్తి ఉన్నవారు నవంబర్ 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన లే అవుట్లలోని వివాద రహితమైన ఓపెన్ ప్లాట్లను సొంతం చేసుకునేందుకు కొనుగోలుదారులు భారీగా ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి, ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)కు చేరువలో ఉన్న తొర్రూర్, బహదూర్‌పల్లి, కుర్మల్‌గూడ ప్రాంతాల్లోని మొత్తం 163 ప్లాట్లను ఈ నెల 17, 18 తేదీల్లో బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు. ఈ వేలం ప్రక్రియ వివరాలను రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం వెల్లడించారు. ఈ ప్లాట్లు కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్నవారు తమ దరఖాస్తులను ఈ నెల 15వ తేదీలోగా సమర్పించాలని ఆయన సూచించారు. ఈ లే అవుట్లు అన్నింటిలోనూ మౌలిక వసతుల కల్పన (రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్) ఇప్పటికే పూర్తయింది. కొనుగోలుదారులు ఎటువంటి ఇబ్బంది లేకుండా తమ అభిరుచులకు అనుగుణంగా ఇళ్లను నిర్మించుకోవడానికి ఇవి అనువుగా ఉన్నాయని ఎండీ గౌతం స్పష్టం చేశారు. ఈ వేలంలో అత్యధికంగా తొర్రూర్ ప్రాంతంలో 200 నుంచి 500 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న 125 ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. ఇదివరకే తొర్రూర్ లే అవుట్‌లో 885 ప్లాట్లలో విడతల వారీగా 517 ప్లాట్లను విక్రయించగా.. ప్రస్తుతం మిగిలిన వాటికి డిమాండ్ ఎక్కువగా ఉంది. దీంతో పాటు కుర్మల్‌గూడలో 200-300 గజాల విస్తీర్ణంలో 25 ప్లాట్లు, బహదూర్‌పల్లిలో 200-1000 గజాల విస్తీర్ణంలోని 13 ప్లాట్లను విక్రయించడానికి నోటిఫికేషన్ విడుదల చేశారు. వేలం ప్రక్రియ పెద్ద అంబర్‌పేటలోని అవికా కన్వెన్షన్‌లో జరుగుతుంది. నవంబర్ 17, 18 తేదీల్లో తొర్రూర్ ప్లాట్లకు, నవంబర్ 18వ తేదీ మధ్యాహ్నం నుంచి బహదూర్‌పల్లి, కుర్మల్‌గూడ ప్లాట్లకు బహిరంగ వేలం నిర్వహించనున్నారు. స్థలం స్వయంగా చూసుకునేందుకు కొనుగోలుదారులు సైట్‌లను సందర్శిస్తున్నారు. ముఖ్యంగా ప్లాట్లను చూసుకుని, పక్కనే ఇళ్లు నిర్మించుకున్న వారితో మౌలిక వసతుల గురించి వాకబు చేస్తూ, వాస్తు వంటి అంశాలను పరిశీలిస్తూ వేలం పాటలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో ప్రభుత్వ ప్లాట్లకు ఉన్న నమ్మకం, వాటి వివాద రహిత స్వభావం కారణంగానే ఈ ప్లాట్లకు ఇంతటి గిరాకీ ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

# తెలంగాణ మహిళలకు శుభవార్త..




తెలంగాణ రాష్ట్రంలోని 65 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు 'ఇందిరా మహిళా శక్తి' చీరలను ఈ నెల 19న (ఇందిరా గాంధీ జయంతి) పంపిణీ చేయనున్నారు. బతుకమ్మ పండుగ నాటికి నాణ్యత కారణంగా పంపిణీ వాయిదా పడింది. ఈసారి చీర ధరను రూ.800గా నిర్ణయించారు. గతంలో ఇది తక్కువగా ఉండేది. చీరలను సిరిసిల్ల, వరంగల్ ప్రాంతాల్లోని చేనేత కార్మికులతో తయారు చేయిస్తున్నారు. యువతులకు 6.5 మీటర్లు, వృద్ధులకు 9 మీటర్ల పొడవున్న రెండు రకాల చీరలను సెర్ప్, మెప్మా ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు బతుకమ్మ పండుగ కానుకగా ఉచితంగా అందించాలనుకున్న చీరల పంపిణీ కార్యక్రమం.. జాప్యం కారణంగా ఇప్పుడు దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ప్రారంభం కానుంది. బతుకమ్మ పండుగ నాటికి చీరలు సిద్ధం కాకపోవడంతో, ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నవంబర్ 19వ తేదీకి వాయిదా వేసింది. ఈ పథకానికి 'ఇందిరా మహిళా శక్తి' అనే కొత్త పేరును కూడా ఖరారు చేసినట్లు సమాచారం. ఇప్పటికే 4.10 కోట్ల మీటర్ల సేకరణ జరిగిందని, వారంలో ఉత్పత్తి పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ కానుకగా అందించిన చీరలు నాసిరకంగా ఉన్నాయని పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడకూడదని నిర్ణయించింది. అందుకే.. ఈసారి చేనేత కార్మికులతో ప్రత్యేకంగా చీరలను తయారీ చేయిస్తున్నారు. ఈ చీరలను సిరిసిల్ల, కరీంనగర్, వరంగల్ ప్రాంతాల్లోని మగ్గాలపై తయారు చేయిస్తున్నందున, నాణ్యమైన ఉత్పత్తికి సమయం ఎక్కువ పట్టింది. బతుకమ్మ పండుగ నాటికి చీరల తయారీ పూర్తి కాకపోవడంతో పంపిణీని వాయిదా వేయక తప్పలేదు. అయితే.. ఈ నెల 15 నాటికి తయారీ పూర్తి చేసి, నవంబర్ 19న పంపిణీ చేయాలని మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వం మొత్తం 1.94 లక్షల మంది మహిళలకు చీరలు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సంఖ్య 18,848 స్వయం సహాయక బృందాల్లో (ఎస్‌హెచ్‌జీ) ఉన్న సభ్యుల సంఖ్యకు సంబంధించినది. అయితే.. ఈ పంపిణీలో ప్రాంతాన్ని బట్టి స్వల్ప మార్పులు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలోని జిల్లాలకు 50 శాతం చీరలు సరఫరా కాగా, మిగతా 50 శాతం త్వరలో సరఫరా కానున్నాయి. మరోవైపు.. జీహెచ్‌ఎంసీ పరిధిలోని మలక్‌పేట సర్కిల్ కార్యాలయాల పరిధిలోని ఆరు డివిజన్లలో ఉన్న సుమారు 25 వేల మంది మహిళా సంఘాల సభ్యులకు మాత్రం ఒక్కో మహిళకు రెండు చీరల చొప్పున పంపిణీ చేయనున్నారు. అంటే.. ఈ ఒక్క సర్కిల్‌లోనే 50 వేల చీరలు పంపిణీ కోసం సిద్ధంగా ఉన్నాయి. ఈ చీరల నాణ్యత విషయంలో ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా వ్యవహరిస్తోంది. గతంలో విమర్శలు రాకుండా ఉండేందుకు, ఒక్కో చీర రూ. 800 విలువ ఉంటుందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ చీరలను సెర్ప్ మరియు మెప్మా వంటి మహిళా సంఘాలకు నాయకత్వం వహించే సంస్థల ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సెర్ప్, పట్టణ ప్రాంతాల్లో మెప్మా ఈ బాధ్యతలను నిర్వహిస్తాయి. అంతేకాకుండా, మహిళల వయసును బట్టి రెండు రకాల పొడవుల్లో చీరలను అందిస్తున్నారు. యువ, మధ్య వయస్కులకు 6.5 మీటర్లు, వృద్ధుల కోసం 9 మీటర్ల పొడవున్న చీరలను పంపిణీ చేయనున్నారు.

# విస్తరించనున్న సింగరేణి సంస్థ..



సింగరేణి సంస్థ సుస్థిర భవిష్యత్తు కోసం ఉద్యోగులు 8 గంటల పనివేళలను పూర్తిగా వినియోగించి, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని సీఎండీ ఎన్. బలరామ్ కోరారు. పోటీని తట్టుకోవడానికి ఇది తప్పనిసరన్నారు. భవిష్యత్తులో సింగరేణిని 10 రాష్ట్రాలకు విస్తరిస్తామని, సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ వంటి అనుబంధ సంస్థలను ప్రారంభిస్తామని తెలిపారు. కార్మికుల సంక్షేమంలో భాగంగా రూ.300 కోట్లతో వెయ్యి క్వార్టర్లు, గోదావరిఖనిలో క్యాథ్ ల్యాబ్, హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుకు ప్రణాళికలు ఉన్నాయని ఆయన వెల్లడించారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీ-సీఎల్) భవిష్యత్తు లక్ష్యాలు, సంస్థ స్థిరత్వం కోసం పని సంస్కృతిని మెరుగుపరచడం అత్యంత అవ-సరమని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ స్పష్టం చేశారు. ఇటీవల సింగరేణి భవన్‌లో గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌తో నిర్వహించిన 39వ నిర్మాణాత్మక సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. బొగ్గు రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ తీవ్రవ-వుతున్న నేపథ్యంలో.. సంస్థ ధరలను తగ్గించాల్సిన పరిస్థితి ఏర్పడిందని సీఎండీ బలరామ్ వివరించారు. ఈ పోటీని తట్టుకోవాలంటే.. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ఒక్కటే మార్గమని, అందుకోసం ప్రతి ఉద్యోగి తమకు కేటాయించిన 8 గంటల పని వేళలను పూర్తిగా సంస్థ అభివృద్ధికి వినియోగించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా.. యంత్రాలను సమర్థంగా వినియోగించుకోవాలని, అలాగే అనవసరంగా విధులకు గైర్హాజరవుతున్న కార్మికులు తప్పకుండా హాజరయ్యేలా యూనియన్ సహకారం అందించాలని కోరారు. సింగరేణి భవిష్యత్తు ప్రణాళికలు కేవలం బొగ్గు ఉత్పత్తికి మాత్రమే పరిమితం కాలేదు. రానున్న రోజుల్లో దేశంలోని పది రాష్ట్రాలకు సంస్థ కార్యకలాపాలను విస్తరిస్తామని సీఎండీ తెలిపారు. సుస్థిర శక్తి రంగంలోకి అడుగుపెడుతూ 5 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేయడం కోసం ప్రత్యేకంగా 'సింగరేణి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్' అనే అనుబంధ సంస్థను ఏర్పాటు చేయనున్నారు. అంతేకాక, అంతర్జాతీయ స్థాయిలో ఖనిజ అన్వేషణ, మైనింగ్ కార్యకలాపాల కోసం 'సింగరేణి గ్లోబల్ లిమిటెడ్' కంపెనీని కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. కార్మికుల సంక్షేమంలో సింగరేణి దేశంలోనే అగ్రస్థానంలో ఉందని సీఎండీ బలరామ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్మికుల సౌకర్యాల విస్తరణలో భాగంగా రూ.300 కోట్ల వ్యయంతో గోదావరిఖని, మణుగూరు, భూపాలపల్లి, కొత్తగూడెం ప్రాంతాల్లో వెయ్యి కొత్త క్వార్టర్ల నిర్మాణాన్ని చేపట్టారు. కార్మికుల వైద్య అవసరాల కోసం గోదావరిఖనిలో మరో రెండు నెలల్లో క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్నట్లు, అలాగే హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు ప్రణాళికలో ఉన్నట్లు తెలిపారు. ఉద్యోగుల పిల్లల కోసం రామగుండం-2 ఏరియాలో సీబీఎస్‌ఈ పా-ఠశాల ప్రారంభించామని, ఇతర ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గుర్తింపు సంఘం గౌరవాధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సింగరేణిని అంతర్జాతీయ సంస్థగా తీర్చిదిద్దడంలో సీఎండీ చొరవను ప్రశంసించారు. ఆయన కార్మికులకు సొంత ఇంటి పథకంను, ఇల్లందు ప్రాంతంలో కొత్త ప్రాజెక్టును ప్రారంభించాలని కోరారు. తీ

# ఓజీ క్లోజింగ్ కలెక్షన్స్..



పవన్ కళ్యాణ్ నటించిన '%హా+%' భారీ అంచనాల నడుమ విడుదలై భారీ ఓపెనింగ్స్ సాధించినా, బాక్సాఫీస్ వద్ద ఆ ఊపును కొనసాగించలేకపోయింది. మొదటి రోజు భారీ కలెక్షన్లు వచ్చినప్పటికీ, తరువాతి రోజుల్లో వసూళ్లు క్రమంగా తగ్గాయి. దేశీయంగా ఈ చిత్రం ₹194.05 కోట్ల నెట్, ప్రపంచవ్యాప్తంగా ₹294.22 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. అయితే సినిమా బడ్జెట్ ₹250 కోట్లకు పైగా ఉండటంతో, బ్రేక్ ఈవెన్ దాటలేకపోయింది. దీనివల్ల ట్రేడ్ వర్గాలు '%హా+%'ను లూజింగ్/ఫ్లాప్గా ప్రకటించాయి. పవన్ స్క్రీన్ ప్రెజెన్స్ ప్రశంసలు పొందినా, కథనం ప్రేక్షకులను పూర్తిగా ఆకట్టుకోలేకపోయింది. టాలీవుడ్ ప్రేక్షకుల్లో పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్‌కి ఉన్న క్రేజ్ వేరే. ఆయన సినిమా విడుదల అంటే అభిమానులకు పండగ. ఇటీవల ఆయన్నుంచి భారీ అంచనాలతో వచ్చిన భారీ కలెక్షన్లు రాబట్టింది. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ గ్యాంగ్‌స్టర్ డ్రామాలో పవన్ కళ్యాణ్‌కి జోడీగా ప్రియాంక అరుళ్ మోహన్ నటించగా.. ఇమ్రాన్ హష్మీ, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి, అర్జున్ దాస్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. పోస్టర్ నుంచి ట్రైలర్ వరకు వచ్చిన ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో వైరల్ కాగా పవన్ మాస్ లుక్‌కి ప్రేక్షకులు భాగా కనెక్ట్ అయ్యారు. రిలీజ్‌కు ముందే %హా+% టాలీవుడ్‌లో అత్యధిక హైప్ ఉన్న సినిమాల జాబితాలో టాప్ ర్యాంక్‌కి చేరింది. ట్రైలర్‌లో పవన్ చూపించిన ఎనర్జీ, స్లో వాక్, డైలాగ్ డెలివరీ, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అభిమానుల్లో "ఇది బ్లాక్‌బస్టర్ బొమ్మ" అనే నమ్మకాన్ని కలిగించాయి. దీంతో ఫ్యాన్స్ థియేటర్లకు ఎదుట భారీగా క్యూలు కట్టారు. భారీ అంచనాల మధ్య సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా రిలీజైన 'ఓజీ' మూవీ ఫస్ట్ డే భారీ కలెక్షన్లతో దుమ్మురేపింది. పవన్ కెరీర్లోనే ఫస్ట్ డే హయ్యస్ట్ గ్రాసర్‌గా రికార్డు క్రియేట్ చేసింది. ఓపెనింగ్ డేలో ఇండియా నుండి ₹84.75 కోట్లు (పెయిడ్ ప్రివ్యూల్‌తో కలిపి) వసూలు చేసిన ఈ మూవీ ఆ తర్వాత ఆ బజ్‌ని కంటిన్యూ చేయలేకపోయింది. దీంతో రెండో రోజే కలెక్షన్లు భారీగా పడిపోయాయి. పవన్ స్క్రీన్ ప్రెజెన్స్, ఎలివేషన్ షాట్స్, హీరోయిజం సన్నివేశాలు ప్రశంసలు అందుకున్నా... కథ, స్క్రీన్‌ప్లే, ఓవర్ బిల్డప్, సినిమా సాగే తీరు పలు ప్రేక్షకులకు ఎక్కువగా కనెక్ట్ కాలేదు. దీంతో ఈ సినిమాకు మిశ్రమమైన స్పందనను తీసుకొచ్చింది. ఫ్యాన్స్ ఈ చిత్రాన్ని ఎంజాయ్ చేసినా, కామన్ ఆడియన్స్ నుంచి కావాల్సిన రీపీట్ ఆడియెన్స్‌ని ఈ సినిమా తీసుకురాలేకపోయింది. భారత్‌లో మొత్తం ₹194.05 కోట్ల నెట్ కలెక్షన్లు చేసింది. ఇందులో %+ూ% కలుపుకుంటే గ్రాస్ ₹228.97 కోట్లు. విదేశాల్లో మాత్రం సినిమా బాగానే ఆడింది. అక్కడ ₹65.25 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. మొత్తం వరల్డ్‌వైడ్ గ్రాస్ కలెక్షన్ ₹294.22 కోట్లుగా నమోదయ్యాయి. దీంతో %హా+% పవన్ కళ్యాణ్ కెరీర్‌లో వరల్డ్‌వైడ్‌గా అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచింది. %హా+% నిర్మాణ వ్యయం దాదాపు ₹250 కోట్లకు పైగా అయ్యిందని సమాచారం. థియేటర్ల ద్వారా సినిమా పూర్తిగా నష్టాలు లేకుండా నిలబడాలంటే కేవలం ఇండియా నుంచే ₹250 కోట్ల నెట్ వసూలు కావాల్సి ఉంది. కానీ ఓవరాల్‌గా ₹194.05 కోట్లు వసూలు చేసిందని ట్రేడ్ లెక్కలు చెబుతున్నాయి. దీన్ని బట్టి చూస్తే దాదాపు ₹55.95 కోట్ల నష్టం వాటిల్లినట్లు లెక్క తేలుతోంది. ఈ వివరాలను బట్టే గూగుల్ కూడా 'ఓజీ' చిత్రాన్ని ఫ్లాప్‌గా తేల్చేస్తోంది. గూగుల్‌లో 'ఓజీ' హిట్టా?.. ఫ్లాపా అని సెర్స్ చేస్తే అని తేల్చేస్తోంది. ఓజీ పవన్ కెరీర్లోనే బ్లాక్‌బస్టర్ అని, ఊరమాస్ హిట్ అని గొప్పలు చెప్పుకుంటోన్న పవన్ ఫ్యాన్స్ ఇప్పుడేం చెబుతారంటూ యాంటీ ఫ్యాన్స్ ప్రశ్నిస్తున్నారు.

# కబ్జా ఆరోపణలు..

టాలీవుడ్ నిర్మాత బెల్లంకొండ సురేష్‌పై ఆస్తి కబ్జా ఆరోపణల ఆధారంగా కేసు నమోదైంది. ఫిల్మ్ నగర్ రోడ్ నంబర్ 7లో తన ఇంటిని బెల్లంకొండ సురేష్ ఆక్రమించేందుకు యత్నించారని శివ ప్రసాద్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. తాళం పగలగొట్టి ఇంట్లోని సామగ్రి ధ్వంసం చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఫిర్యాదు మేరకు పోలీసులు బీఎన్ఎస్ 329(4), 324(5), 351(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సురేష్ కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉండగా ఆయన కుమారులు సాయి శ్రీనివాస్, గణేష్ సినిమాల్లో బిజీగా కొనసాగుతున్నారు. టాలీవుడ్‌లో ఎన్నో అద్భుతమైన చిత్రాలు నిర్మించి ప్రముఖ నిర్మాతల్లో ఒకరిగా పేరు తెచ్చుకున్నారు బెల్లంకొండ సురేష్. ఆది, నా ఆటోగ్రాఫ్, కందిరీగ, బాడీగార్డ్, లక్ష్మీ నరసింహ, చెన్నకేశవరెడ్డి, రభస, అల్లుడు శ్రీను చిత్రాలతో వరుసగా కమర్షియల్ హిట్స్ అందుకున్న ఆయన ఆ తర్వాత సినిమాల నిర్మాణానికి దూరమయ్యారు. భారీ చిత్రాల నిర్మాతగా, డిస్ట్రిబ్యూటర్‌గా పవర్‌ఫుల్‌గా ఎదిగిన సురేష్‌కి ఫిల్మ్ నగర్‌లో మంచి నెట్‌వర్క్, సినిమాలపై పట్టు ఉన్న నిర్మాతగా ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు ఉండేది. తాజాగా బెల్లంకొండ సురేష్ వార్తల్లోకి ఎక్కారు. ఫిల్మ్‌నగర్‌లో ఆయనపై కేసు నమోదైంది. ఫిల్మ్‌నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని రోడ్ నం.7లో ఉన్న తన ఇంటిని బెల్లంకొండ సురేష్ కబ్జా చేశారంటూ శివ ప్రసాద్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. కొంతకాలంగా ఆ ఇంటిని మూసివేసి బంధువుల వద్ద ఉంటున్నానని, ఈ లోగా బెల్లంకొండ సురేష్, అతని అనుచరులు ఇంటి తాళం పగలగొట్టి లోపలకు ప్రవేశించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా ఇంట్లోని సామాగ్రిని ధ్వంసం చేసి గోడలను పాడుచేసినట్లు ఆరోపించారు. శివ ప్రసాద్ తిరిగి వచ్చినప్పుడు ఇంటి వద్ద పరిస్థితిని చూసి షాకయ్యారట. వెంటనే తన సిబ్బందిని ఈ విషయంపై మాట్లాడేందుకు బెల్లంకొండ సురేష్ ఇంటికి పంపగా అక్కడ వాగ్వాదం తీవ్రస్థాయికి వెళ్లి, దాడి ప్రయత్నం కూడా జరిగినట్లు శివ ప్రసాద్ ఫిర్యాదులో తెలిపారు. ఈ ఫిర్యాదు మేరకు పోలీసులు బీఎన్ఎస్ 329(4), 324(5), 351(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై బెల్లంకొండ సురేష్ వైపు ఇంకా ఎలాంటి ప్రకటన రాలేదు. బెల్లంకొండ సురేష్ సినిమాల నిర్మాణానికి కొన్నేళ్లుగా దూరంగా ఆయన కుటుంబం మాత్రం టాలీవుడ్‌లో కొనసాగుతోంది. ఆయన పెద్ద కుమారుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా స్థిరపడడానికి బలంగా ప్రయత్నాలు చేస్తున్నాడు. అల్లుడు సీను, జయజానకినాయక, సీత, కవచం వంటి చిత్రాల్లో నటించిన శ్రీనివాస్ ఇటీవల భైరవంతో యావరేజ్, 'కిష్కింధపురి'లో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్నారు. ఫామ్‌లోకి వచ్చిన ఆయన వరుస సినిమాలు లైన్లో పెడుతున్నారు. చిన్న కుమారుడు బెల్లంకొండ గణేష్.. స్వాతిముత్యం చిత్రం ద్వారా హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. అయితే ఆ చిత్రం చెప్పుకోదగ్గ సక్సెస్ అందుకోలేకపోయింది. ప్రస్తుతం గణేష్ కొత్త కథల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలుస్తోంది. ఒకవైపు బెల్లంకొండ కుటుంబం సినీ ప్రయాణం కొనసాగుతుండగా మరోవైపు బెల్లంకొండ సురేష్‌పై నమోదైన ఈ కేసు సినీ పరిశ్రమలో, ఫిల్మ్ నగర్‌లో చర్చనీయాంశంగా మారింది.

# 'ది రాజా సాబ్' మళ్లీ రీషూట్...




సింగరేణి సంస్థ సుస్థిర భవిష్యత్తు కోసం ఉద్యోగులు 8 గంటల పనివేళలను పూర్తిగా వినియోగించి, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని సీఎండీ ఎన్. బలరామ్ కోరారు. పోటీని తట్టుకోవడానికి ఇది తప్పనిసరన్నారు. భవిష్యత్తులో సింగరేణిని 10 రాష్ట్రాలకు విస్తరిస్తామని, సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ వంటి అనుబంధ సంస్థలను ప్రారంభిస్తామని తెలిపారు. కార్మికుల సంక్షేమంలో భాగంగా రూ.300 కోట్లతో వెయ్యి క్వార్టర్లు, గోదావరిఖనిలో క్యాథ్ ల్యాబ్, హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుకు ప్రణాళికలు ఉన్నాయని ఆయన వెల్లడించారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) భవిష్యత్తు లక్ష్యాలు, సంస్థ స్థిరత్వం కోసం పని సంస్కృతిని మెరుగుపరచడం అత్యంత అవసరమని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ స్పష్టం చేశారు. ఇటీవల సింగరేణి భవన్‌లో గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌తో నిర్వహించిన 39వ నిర్మాణాత్మక సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. బొగ్గు రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ తీవ్రమవుతున్న నేపథ్యంలో.. సంస్థ ధరలను తగ్గించాల్సిన పరిస్థితి ఏర్పడిందని సీఎండీ బలరామ్ వివరించారు. ఈ పోటీని తట్టుకోవాలంటే.. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ఒక్కటే మార్గమని, అందుకోసం ప్రతి ఉద్యోగి తమకు కేటాయించిన 8 గంటల పని వేళలను పూర్తిగా సంస్థ అభివృద్ధికి వినియోగించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా.. యంత్రాలను సమర్థంగా వినియోగించుకోవాలని, అలాగే అనవసరంగా విధులకు గైర్హాజరవుతున్న కార్మికులు తప్పకుండా హాజరయ్యేలా యూనియన్ సహకారం అందించాలని కోరారు. సింగరేణి భవిష్యత్తు ప్రణాళికలు కేవలం బొగ్గు ఉత్పత్తికి మాత్రమే పరిమితం కాలేదు. రానున్న రోజుల్లో దేశంలోని పది రాష్ట్రాలకు సంస్థ కార్యకలాపాలను విస్తరిస్తామని సీఎండీ తెలిపారు. సుస్థిర శక్తి రంగంలోకి అడుగుపెడుతూ 5 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేయడం కోసం ప్రత్యేకంగా 'సింగరేణి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్' అనే అనుబంధ సంస్థను ఏర్పాటు చేయనున్నారు. అంతేకాక, అంతర్జాతీయ స్థాయిలో ఖనిజ అన్వేషణ, మైనింగ్ కార్యకలాపాల కోసం 'సింగరేణి గ్లోబల్ లిమిటెడ్' కంపెనీని కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. కార్మికుల సంక్షేమంలో సింగరేణి దేశంలోనే అగ్రస్థానంలో ఉందని సీఎండీ బలరామ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్మికుల సౌకర్యాల విస్తరణలో భాగంగా రూ.300 కోట్ల వ్యయంతో గోదావరిఖని, మణుగూరు, భూపాలపల్లి, కొత్తగూడెం ప్రాంతాల్లో వెయ్యి కొత్త క్వార్టర్ల నిర్మాణాన్ని చేపట్టారు. కార్మికుల వైద్య అవసరాల కోసం గోదావరిఖనిలో మరో రెండు నెలల్లో క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్నట్లు, అలాగే హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు ప్రణాళికలో ఉన్నట్లు తెలిపారు. ఉద్యోగుల పిల్లల కోసం రామగుండం-2 ఏరియాలో సీబీఎస్‌ఈ పాఠశాల ప్రారంభించామని, ఇతర ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గుర్తింపు సంఘం గౌరవాధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సింగరేణిని అంతర్జాతీయ సంస్థగా తీర్చిదిద్దడంలో సీఎండీ చొరవను ప్రశంసించారు. ఆయన కార్మికులకు సొంత ఇంటి పథకంను, ఇల్లందు ప్రాంతంలో కొత్త ప్రాజెక్టును ప్రారంభించాలని కోరారు. తీ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న 'ది రాజాసాబ్' సంక్రాంతికే థియేటర్లలోకి రానుందని నిర్మాత ఎస్‌కెఎన్ క్లారిటీ ఇచ్చారు. షూటింగ్ పూర్తి కాలేదని, రీషూట్లు జరుగుతున్నాయన్న రూమర్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. కానీ "పండగకు వస్తున్నాం%ౌ% పండగ చేసుకుంటున్నాం" అంటూ ఎస్‌కెఎన్ చేసిన ట్వీట్‌తో రిలీజ్ డేట్ జనవరి 9 ఫిక్స్ అయినట్టైంది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నాడు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లు తెలుగు సినీ ఇండస్ట్రీలోనే కాకుండా దేశవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేకమైన మాస్ ఇమేజ్‌ను సొంతం చేసుకున్నాడు రెబల్ స్టార్ ప్రభాస్ . 'బాహుబలి'తో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఆయన ఆ తర్వాత సాహో, రాధేశ్యామ్, ఆదిపురుష్, సలార్, కల్కి 2898ఏడీ.. ఇలా వరుసగా భారీ స్థాయిలో సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నాడు. ప్రభాస్ సినిమాల రిలీజ్ అంటే అభిమానులకు పండగే. ప్రభాస్ ' ది రాజా సాబ్ ' చిత్రం ద్వారా సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ప్రభాస్ స్టైల్.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at Crime Counter Office, Opp Parivarthana school, Narasaraopate Road, Sattenapalle, AP. 522403. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com